ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 02-04-2026 సంపుటి : 1 సంచిక :286 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## హార్ముజ్‌లో అధికారికంగా టోల్ వసూలు..

### ఎంతో తెలుసా..?



- భారీ ఛార్జీలు: ఒక్కో చమురు ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ. 18.90 కోట్లు వసూలు చేయాలని నిర్ణయించారు.
- నిషేధాలు: అమెరికా మరియు ఇజ్రాయెల్‌కు చెందిన నౌకల రాకపోకలపై ఇరాన్ నిషేధం విధించింది.
- అమలు: ఇప్పటికే 26 నౌకలు IRGC (ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్) నిర్దేశించిన నిబంధనల ప్రకారం క్లియరెన్స్ పొంది ప్రయాణించాయి.

2లో..

## మహిళలకు నెలకు రూ.3వేలు..

అస్సాంలో భాజపా మ్యానిఫెస్టో విడుదల





2లో..

## నేతన్నలకు గుడ్ న్యూస్.. నేటి నుంచే ఉచిత విద్యుత్ అమలు..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటూ ఈ రోజు నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా చేనేత మగ్గానికి 200 యూనిట్లు, పవర్ లూమ్ కి 500 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ అందజేయనున్నామన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 93,000 చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లకు లబ్ధి చేకూరనుందని చెప్పారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది నిదర్శనం వివరించారు.

## స్వర్ణాంధ్ర కోసం 6 సూత్రాలతో ముందుకెళ్తున్నాం..



- స్వర్ణాంధ్ర కోసం 6 సూత్రాలతో ముందుకెళ్తున్నాం
- రాజధాని అమరావతిని ఎవరూ ఏం చేయలేరు
- వైసీపీ మూడు ముక్కలాట ఆడిందన్న చంద్రబాబు
- స్వర్ణాంధ్ర అభివృద్ధి కోసం ఆరు సూత్రాలతో ముందుకు వెళ్తున్నట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

పింఛన్ల పంపిణీలో భాగంగా నెల్లూరు జిల్లా ఉదయగిరి జిల్లాలోని వింజమూరులో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీపై మండిపడ్డారు.. గత ఐదేళ్లు అరాచక, విధ్వంస పాలన సాగిందని ధ్వజమెత్తారు. తన జీవితంలో ఇలాంటి వ్యక్తిని, పార్టీని చూడలేదన్నారు. వైసీపీది మూడు ముక్కలాట.. మూడు రాజధానులు నినాదం అని ఎద్దేవా చేశారు.రాజధాని అమరావతి కోసం ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేస్తే కనీసం అసెంబ్లీకి కూడా రాలేదని ధ్వజమెత్తారు. వైసీపీ అని చెప్పుకునేందుకు ఆ పార్టీ నేతలు సిగ్గు పడాలన్నారు. అమరావతిని ఇంచు కూడా కదిలించలేరని.. ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అమరావతి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.“రాజధాని మీద దుష్ప్రచారం చేశారు. ముంపు ప్రాంతం, స్మశానం అంటూ హేళన చేశారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా పింఛన్లు పెంచి ఇస్తున్నాం. రూ.2730 కోట్లు నెలకు ఖర్చు పెడుతున్నాం. ఇప్పటికే రూ.60 వేల కోట్లు పింఛను కింద అందించాం. స్టూడెంట్స్ స్కూల్‌కి వెళ్లేలోపు తల్లుల అకౌంట్‌లో డబ్బులు వేస్తాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరం వాటర్ ఉదయగిరికి కూడా వస్తాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 ను తీసుకొచ్చాం. 25 వేల కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అదానీ సిద్ధంగా ఉన్నారు.

## త్వరలో తుళ్లూరులో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం: బాలకృష్ణ

- ధునాతన సాంకేతికత: బీడీఎల్ (దీణా) సంస్థ తమ సీఎస్ఆర్ నిధులతో అందించిన ఏఐ (ఇూX) సాంకేతికత కలిగిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని బాలకృష్ణ ప్రారంభించారు. ఇది తక్కువ సమయంలోనే కచ్చితమైన ఫలితాలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

2లో..



## చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు.




### నలుగురికి తీవ్రగాయాలు

- రాష్ట్ర హోంమంత్రి అనిత ఈ ఘటనపై తక్షణమే స్పందించారు.
- కృష్ణా జిల్లా ఎస్పీతో మాట్లాడి పేలుడు వివరాలు తెలుసుకున్నారు.
- గాయపడిన పోలీసులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు.

2లో..

## భారత ఎన్నికల తీరు మారాల్సిందే





ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్‌లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు.



## ఇంద్రకీలాద్రిపై సిబ్బంది చేతివాటం.. బంగారాన్ని రోల్డ్‌గోల్డ్‌గా మార్చేందుకు యత్నం



ఇంద్రకీలాద్రి: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపులో సిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. భక్తులు సమర్పించిన బంగారాన్ని దారి మళ్లించే ప్రయత్నం చేశారు.

## ఉద్యోగాలపై సీఎం రేవంత్‌రెడ్డివి కాకి లెక్కలు: హరీశ్‌రావు

ఆరు గ్యారంటీలను అమలు చేస్తామంటూ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.



## రాష్ట్ర విభజన కంటే..

వైకాపా పాలనతోనే ఎక్కువ నష్టం: నిమ్మల



2లో..

- అభివృద్ధి - సంక్షేమం: కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తోందని, సంపదను సృష్టిస్తూనే ప్రజలకు పంచుతున్నామని చెప్పారు.
- కీలక విజయాలు: ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.

# అడవులను అమ్ముతున్నారు






- భారీ వృక్షాలను తొలగిస్తున్న దళారులు
- ప్రకృతికి ప్రమాదంగా మారిన చెట్ల నరికివేత
- గొడ్డలి పెట్టును అరికట్టలేని అటవీ అధికారులు

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు... మానవాళికి ఊపిరి...అని ఒక ప్రక్క కూటమి ప్రభుత్వం బల్ల గుద్ది చెబుతుంటే ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు,లింగపాలెం ధర్మాజీగూడెం పాటు కొన్ని మండలాల్లోని అటవీ ప్రాంతంలోనే కాకుండా పొలాల్లో,రోడ్లు పొడవునా ఉన్న చెట్లను మొదళ్ళతో సహా పెకిలించివేస్తున్నారు.ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి ప్రజలకు ఉపయోగపడే విధంగా మొక్కలను నాటుతుంటే పర్యవేక్షణ లేకపోవడంతో కొంతమంది దళారులు రాత్రికి రాత్రి చెట్లను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో అటవీఅధికారుల ద్వారా పెంచుతున్న ప్లాంటేషన్ కనుమరుగవుతున్నాయి.దళారుల,కలప స్మగ్లర్ల ధనదాహానికి విలువగల టేకు,ఎగిస,మారుజాతివృక్షాలు అంతరించిపోతున్నాయి. అధికారుల అనుమతి లేకుండా పొలాల్లో ఉన్న,మామిడి, జీడిమామిడి,పొలాలకు వెళ్లే దారులకు ఇరు వైపులా ఉన్న తాటిచెట్లను ఇష్టరాజ్యంగా దళారులు తరలించుకు పోతున్నా,మాముళ్లకు అలవాటుపడిన కొంతమంది అటవీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఒక మొక్క పెరగాలంటే దాని కాలంతో పాటుగా ప్రజాధనం ప్రభుత్వధనం ఖర్చువుతుంది.ఇవన్నీ ప్రక్కన పెడితే వీఎస్ ఎస్ ద్వారా ఏళ్లతరబడి పెంచిన భారీచెట్లను అధికారులతో చేతులు కలిపిన అక్రమార్కులు తరలించుకుపోతున్నారు.వీఎస్ ఎస్ , అటవీ అధికారులు ఇప్పటివరకు ఎన్ని చెట్లను నరికారు.. నరికిన చెట్ల సొమ్ము ప్రభుత్వ ఖజానా లో జమ చేసారా అనేది లెక్క తేలాల్సింది.

### అటవీ భూముల్లో అనధికార ఛాంబర్ల ఏర్పాటు

అటవీ అధికారులు మాకేమి సంబంధం లేదన్నట్లుగా ఉండటం, దళారులకు వరంగా మారింది.పోడుభూముల పేరుతో అటవీప్రాంతాలన్నీ ఆక్రమణకు గురవుతున్నా ఆఫీసులకే పరిమితమైన అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. అక్రమ మార్గంలో ఛాంబర్లను ఏర్పాటు చేసి దళారులు కోట్లు సంపాదిస్తుంటే, పోడు భూముల యజమానులు మాత్రం మరీ పేదరికంలో కి జారుతున్నారు.ఛాంబర్ల నిర్వాహకులు దగ్గర నుంచి మెండుగా మామూళ్లు దండుకుంటున్న పాత అధికారులు మాట అలా ఉంచితే,కొత్తగా వచ్చిన అటవీ, రెవిన్యూ,విద్యుత్, భూగర్భ జలాలు శాఖల అధికారులకు కాసుల వర్షం కురుస్తోంది.మారుమూల ఏజెన్సీ మండలాలకు పనిష్మెంట్ మీద బదీలీపై వస్తున్న అధికారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా ఆదాయం ఉంటుందనే దాంట్లో ఎలాంటి అతిశయోక్తి లేదు.అనుమతుల్లేకుండా ఛాంబర్ల ను నిర్వహిస్తున్నారని ఆ శాఖల అధికారులు డబ్బులు దండుకోవడమే కాకుండా,కొత్తగా అంక్రమఛాంబర్ల ఏర్పాటు అన్నిశాఖల అధికారులు సహకరించి సంచులు నింపుకుంటున్నారనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత శాఖల జిల్లా అధికారులు అక్రమకలప తరలింపు,అనధికార ఛాంబర్ల ఏర్పాటును కట్టడి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.నోట్:పూర్తి వివరాలతో (ఆధారాలతో) ప్రత్యేక కథనాలు వచ్చే సంచికలో .....

# వృద్ధులకు ఆర్థిక భరోసా... ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీలో నవీన్ కుమార్

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీఏ కూటమి భాగస్వామ్యంతో అమలు చేస్తున్న ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం శ్రీకాళహస్తి పట్టణంలోని బహదూర్‌పేట 7వ వార్డు, పోస్ట్ ఆఫీస్ వీధిలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమాన్ని జనసేన పార్టీ నాయకుడు పసుపులేటి నవీన్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులైన వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు నేరుగా అందజేశారు. ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసే విధానం వల్ల ప్రజలకు సౌకర్యవంతంగా సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా వృద్ధులకు ఇది పెద్ద ఊరటనిస్తున్నదని అన్నారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకురానున్నట్లు నవీన్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తిరుమల దర్శనానికి అల్లు స్నేహ రెడ్డి... తిరుపతి ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



సినీ నటుడు అల్లు అర్జున్ సతీమణి అల్లు స్నేహ రెడ్డి, తన కూతురితో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుపతి ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ప్రాంతానికి చెందిన అల్లు అర్జున్ ఫ్యాన్స్ లీడర్ అల్లు షఫీ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు.అల్లు స్నేహ రెడ్డి కూడా అభిమానులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అభిమానులు ఆమెను చూసేందుకు ఆసక్తి చూపారు

# అమరావతి చట్టబద్ధతపై హర్షం ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్టబద్ధం చేస్తూ లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టడం పట్ల శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఏపీ అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రం అంగీకరించడం శుభపరిణామమని పేర్కొన్నారు.అమరావతి నిర్మాణానికి 34 వేల ఎకరాల భూములు సమర్పించిన రైతుల త్యాగం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని సుదీర్ రెడ్డి అన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానంపై విశ్వాసంతో ముందుకు వచ్చిన రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా ఈ నిర్ణయం కీలకమని చెప్పారు.లోక్‌సభలో బిల్లుకు చట్టబద్ధత లభించడం ద్వారా అమరావతి ప్రాంతంలో భూముల విలువ పెరగడంతో పాటు భారీ స్థాయిలో పెట్టుబడులు రానున్నాయని ఆయన తెలిపారు. నిర్మాణ రంగం వేగవంతమవుతుందని, రాష్ట్ర అభివృద్ధికి ఇది నూతన దశగా మారుతుందని వ్యాఖ్యానించారు.మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయాన్ని సుదీర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆ నిర్ణయం రాష్ట్రంలో అనిశ్చితి వాతావరణాన్ని సృష్టించిందని, అభివృద్ధిని అడ్డుకుందని అన్నారు. ప్రస్తుతం ఆ గందరగోళానికి ముగింపు పలికినట్లైందని స్పష్టం చేశారు.రాజధాని అంశంపై వైసీపీ వైఖరిని ఆయన ద్వంద్వ వైఖరిగా అభివర్ణించారు. బయట ఒక విధంగా, పార్లమెంట్‌లో మరో విధంగా వ్యవహరించడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని విమర్శించారు.రాష్ట్ర నడిబొడ్డున ఉన్న అమరావతిని అభివృద్ధి చేయడమే సరైన నిర్ణయమని సుదీర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు రాజధాని లేక ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు ముగింపు పలికే దిశగా ఈ పరిణామం దన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి అద్భుత రాజధానిగా రూపుదిద్దుకోనుందని, ఇప్పటికే జాతీయ స్థాయి సంస్థలు, హైటెక్ నిర్మాణాలు ఆ దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. త్వరలో అమరావతి రాష్ట్రానికి గర్వకారణంగా మారుతుందని, చంద్రబాబు నాయుడు విజన్ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని సుదీర్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

# పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా... శ్రీకాళహస్తిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "పేదల సేవలో... ఎన్టీఆర్ భరోసా" పింఛన్ల పంపిణీ కార్యక్రమం శ్రీకాళహస్తిలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 18వ వార్డు పరిధిలో లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు మాట్లాడుతూ, సంక్షేమం మరియు సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా దివ్యాంగుల పింఛన్లను పెంచి వారికి ఆర్థిక భరోసా కల్పించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ల పెంపు జరగలేదని విమర్శించారు.సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం ప్రతి నెల భారీగా నిధులు వెచ్చిస్తూ పేదలకు అండగా నిలుస్తోందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షుడు రావిళ్ల మునిరాజా నాయుడు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఒకే రోజు ఫించన్లు పెంపు నిర్ణయం చారిత్రాత్మకం

- జిల్లాలో 2,56,935 మందికి రూ 112.89 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో బుధవారం "పేదల సేవలో" ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లును ఇంటింటికి వెళ్ళి కుటుంబ యోగాక్షేమాలను, గ్రామ సమస్యలు అడిగి తెలుసుకుని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారులకు పింఛన్లు సొమ్ము లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకే రోజు ఫించన్లు పెంపు నిర్ణయం చారిత్రాత్మకం అని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు సమయం పట్టిందని, అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకే రోజున పెద్ద ఎత్తున ఫించన్లు సొమ్ము పెంచి అందిస్తున్నామని, నిరుపేదలు ముఖంలో చిరునవ్వులు మాకు ఎంతో సంతృప్తి కలుగుతుందని అన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ 3 వేలు నుంచి రూ 4 వేలుకు, దివ్యాంగులకు రూ 3 వేలు నుంచి రూ 6 వేలుకు, మంచం మీద ఉన్న వారికి రూ 5 వేలు నుంచి రూ 10 వేలు, రూ 15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామన్నారు. పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం రంగులు మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు వితంతువులు దివ్యాంగులుపై పెట్టలేదు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదవాడి ఇంటి గుమ్మం దగ్గరకు స్వయంగా వెళ్ళి పెన్షన్లు సొమ్మును అందిస్తున్నారని, గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చెయ్యలేదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాలు ప్రజలకు మేలు చెయ్యాలనే ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమం దిశగా మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, వివిధ సామాజిక పింఛన్లు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి కష్టపడినవారికే గుర్తింపు కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర సభ్యుడిగా అమ్మపాలెం రమణారెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఈ నియామకాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో రమణారెడ్డిని శేషావస్త్రం, పూలమాలతో కోలా ఆనంద్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే పదవులు లభిస్తాయని, స్థానికంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.తనపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి రమణారెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ, గతంలో జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేసిన అనుభవంతో ఇకపై కూడా పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీడి బాలాజీ, కిషన్ మోర్చా అధ్యక్షుడు కునాటి నాగరాజు సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి 19వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ఘనంగా

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్




శ్రీకాళహస్తి పట్టణంలోని 19వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, 19వ వార్డు ఇంచార్జ్ జి. మధు, సురేష్, టౌన్ సెక్రటరీ కార్తీక్, మహిళా నాయకులు పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ నగదును పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా పేదలు, వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి అర్హుడికి సహాయం అందేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని, ప్రతి లబ్ధిదారునికి నేరుగా ప్రయోజనం చేరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నాయకులు స్పష్టం చేశారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన బుక్కంపాలెం... కేంద్రం నుంచి కోటి రూపాయల గ్రాంట్

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్




కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాలలో భాగంగా శ్రీకాళహస్తి రూరల్ మండలం బుక్కంపాలెం గ్రామపంచాయతీ “మహిళల స్నేహపూర్వక పంచాయతీ” విభాగంలో ఎంపికైంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్‌గా రూ.1 కోటి మంజూరు చేసింది.ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా బుక్కంపాలెంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగినేని చెంచయ్య నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ భక్తి రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, మాజీ అధ్యక్షుడు కామేష్ యాదవ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రవీంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు.అలాగే పార్టీ నాయకులు జగదీష్ రెడ్డి, మహేష్ రవి, మాజీ సర్పంచ్ రేఖతో పాటు అధికారులు డీఎల్పీఓ సుస్మిత, ఎంపీడీవో పెంచల శ్యామ్, డిప్యూటీ ఎంపీడీవో పద్మజా, వరప్రసాద్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందం వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ అభివృద్ధికి ఈ అవార్డు మరింత ప్రోత్సాహం కల్పిస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# పట్టు విడవని పట్టు కార్మికులు

**– కలెక్టర్, పిఓ లా హామీతో ధర్నా విరమణ...**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



పట్టు పారిశ్రమ వర్కర్స్ పెండింగ్ వేతనాలు చెల్లించాలని,పట్టు పండించిన రైతులకు పెండింగ్ బకాయి సొమ్ము 1 కోటి 47 లక్షలు పైచిలుకు చెల్లించాలని ఐటిడిఏ వద్ద 7 గ్రామాల పట్టు పరిశ్రమ వర్కర్స్,రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా 3 సంవత్సరాల వేతన బకాయిలు,2 సంవత్సరాల రైతుల అమ్మినా పట్టుకాయల సొమ్ము ఇవ్వాలని నినాదాలు ఇస్తున్నా సందర్భంగా ఐటిడిఏ పిఓ గ్రీవెన్స్ నుండి బయటకు వచ్చి పట్టు పారిశ్రమ కార్మికుల సమస్యలు విని మీ సమస్య త్వరలోనే పరిష్కారం చేస్తాను అని హామీ ఇచ్చారు. అయిన సరే పట్టు కార్మికులు ధర్నా కొనసాగించడంతో జూశీ, కలెక్టర్ చొరవతో మాట్లాడి సోమవారం పట్టు పారిశ్రమ వర్కర్స్ రైతులు తో కలెక్టర్ ప్రత్యేక సమయం కేటాయించి వారి సమస్య పరిష్కరిస్తాను అని కలెక్టర్ హామీతో పట్టు పారిశ్రమ వర్కర్స్ రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో కొక్కెరపాటి రవీంద్ర 7 గ్రామాల పట్టు పరిశ్రమ కూలీలు,రైతులు పాల్గొన్నారు.

# క్రైస్తవులు, దళితులు,ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలి

**– దళిత సేన డిమాండ్**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



కేంద్ర ప్రభుత్వం1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దుచేసి దళిత క్రైస్తవులు ,దళితులు, ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలి దళిత సేన డిమాండ్ చేసింది.ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం అమ్మపాలెం లో జరిగిన దళిత సేన మహిళా కార్యకర్తల సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిలుపుదల చేసి పున సమీక్ష చేయాలని విజ్ఞప్తి చేస్తారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దుచేసి దళిత క్రైస్తవులకు దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించుటకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని రవి ప్రకాష్ డిమాండ్ చేశారు.రాజ్యాంగం లోని ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడు తనకి నచ్చిన మతాన్ని ఆచరించవచ్చు ప్రచారం చేయవచ్చు కులం వేరు మతం వేరు కావున దేశంలోని ఏ కులం వారైనా తనకు నచ్చిన మతాన్ని ఆచరించే స్వేచ్ఛ స్వతంత్రం కలిగి ఉన్నారని గుర్తు చేశారు. అందుకు దళిత క్రైస్తవ, దళిత, ముస్లింల కు ఎస్సీ హోదా కల్పించే వరకు ఉద్యమం చేస్తామని తెలియ జేశారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా దళిత సేన మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ ఏలూరు జిల్లా దళిత సేన కార్యదర్శి ముత్యాల ఝాన్సీ రాణి, దెందులూరు నియోజకవర్గం అధ్యక్షురాలు రే మల్లె స్వర్ణకమలం, అమ్మపాలెం గ్రామ అధ్యక్షురాలు పానమాల మల్లేశ్వరి,మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎవ్వరూ ఎండ తీవ్రతకు గురికాకుండా అప్రమత్తం చేయాలి






**– ఎల్నినో ప్రభావంతో ఎండా తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం**
**– చిన్నపిల్లలు, వృద్దులు జాగ్రత్తగా ఉండాలి**
**– చలివేంద్రాలు ఏర్పాటుచేయాలి**
**– ఆసుపత్రులలో ప్రత్యేక వార్డులు ఏర్పాటుచేయాలి**
**– ఎండ తీవ్రతపై ముందస్తు జాగ్రత్త చర్యలపై అధికారులతో కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ప్రస్తుత వేసవిలో ఎల్నినో ప్రభావం కారణంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రజలను అప్రమత్తం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం ఎల్నినో ప్రభావం కారణంగా ఎండ తీవ్రతపై తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో అధిక వేసవిలో అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉన్నందున, అత్యవసరమైతే తప్ప ఎండలో ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్దులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు బయట తిరగడం నివారించాలన్నారు. ఎండ తీవ్రతకు గురికాకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కలిగించాలని, చలివేంద్రాలు ఎక్కువగా ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే చికిత్స అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక వార్డులు ఏర్పాటుచేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులు అన్నింటిలోనూ అవసరమైన మేర ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు సిద్ధం చేయాలన్నారు. వేడి గాలులు వీసీ సమయంలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు నుండి వెళ్లే సమయంలో బయట తిరగకుండా పిల్లలు నేరుగా ఇంటికి వెళ్లేలా చూడాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు త్రాగునీరు, నీడలాగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సు స్టాండ్లు, బస్సు షెల్టర్లలో త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అగ్నిమాపక శాఖ, రెవిన్యూ, తదితర శాఖల వారు ఫైర్ క్రాకర్స్ వంటి వాటికి జారీ చేసే లైసెన్స్ లు షాపులను పరిశీలించాలన్నారు. ఎండా తీవ్రత కారణంగా దెబ్బతినే పంటలు గురించి, వాటిని పరిరక్షించుకునే విధానాలు గురించి రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసే పోలీసు సిబ్బందికి ఎండ తీవ్రతకు గురికాకుండా అవసరమైన కూల్ జాకెట్స్ అందించాలన్నారు. ఎండా తీవ్రతపై ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో సామాజిక మాధ్యమాలలో సమాచారాన్ని వ్యాప్తి జరగకుండా చూడాలన్నారు. పాఠశాలలోని వాటర్ ట్యాంకులు, ఓ హెచ్ ఆర్ ఎస్ లలో త్రాగునీటి నాణ్యతను పరిశీలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో త్రాగునీటి ఎటువంటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ భాస్కర్, డిపిఓ అనురాధ, జిల్లా పరిషత్ సీఈఓ భీమేశ్వరరావు, డిసిహెచ్ ఎస్ డా.పాల్ సతీష్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఐసిసిఎస్ పీడీ సరదా, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, వ్యవసాయాధికారి హబీబ్ భాసా, ఉద్యానవనాలు శాఖాధికారి సాజా నాయక్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు, పశుసంవర్ధనక శాఖాధికారి గోవిందరాజులు, ఆర్టీసీ ఆర్ ఎం షబ్నమ్ పాల్గొన్నారు.

# ప్రతినెల సక్రమంగా పెన్షన్ అందజేత

**– స్పష్టం చేసిన ఏలూరు ఎమ్మెల్యే రాధాకృష్ణయ్య**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



ప్రతి నెల 1వ తారీకు తప్పకుండా లబ్ధిదారులందరికీ పెన్షన్ అందించాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అందుకే గత 20 నెలలుగా క్రమం తప్పకుండా లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్నామని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తెలియజేశారు. స్థానిక 38వ డివిజన్ నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలోఎమ్మెల్యే బడేటి చంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ప్రతినెల పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలనేది ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశమని అలాగే కూటమి ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని అలాగే ప్రతి డివిజన్లో శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,ఉడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్ , ఞావీజ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి , ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం , ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు ,డివిజన్ ఇంచార్జ్ ఈతకోట శ్రీను, డివిజన్ కో ఇంచార్జ్ శీలా దుర్గాప్రసాద్ , డివిజన్ ప్రెసిడెంట్ ఖయ్యా చౌదరి , స్థానిక నాయకులు పాలడుగు నాగమణి , డొక్కు రవీంద్ర , ఆంద్ర ఠాగూర్, బిజెపి నాయకులు నడపన భాస్కర్ రావు, జనసేన నాయకులు వీరంకి పండు, సరిది రాజేష్ వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల సంక్షేమంపై లోకేష్‌తో దశరథాచారి చర్చలు పలు కీలక సూచనలు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ డైరెక్టర్లతో రాష్ట్ర ఐటి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని తన నివాసంలో సమావేశమయ్యారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లతో కలిసి పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డా. జి. దశరథాచారి లోకేష్‌ను కలిసి విశ్వబ్రాహ్మణ వర్గానికి ప్రభుత్వం అందించాల్సిన సహాయంపై వివరించారు. రాష్ట్రంలోని ప్రతి దేవస్థాన ధర్మకర్తల మండలిలో విశ్వబ్రాహ్మణులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కడప విమానాశ్రయానికి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి పేరు పెట్టాలని, చేతివృత్తి కళాకారులకు ‘ఆదరణ’ పథకం ద్వారా నాణ్యమైన పనిముట్లు అందించాలని కోరారు. అలాగే కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను బ్యాంకుల ద్వారా కాకుండా నేరుగా లబ్ధిదారులకు అందించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు.ప్రముఖ దేవాలయాల్లోని మింట్‌లలో విశ్వబ్రాహ్మణులకు ఉపాధి కల్పించాలని, కొయ్య పనివారికి మరియు దారుశిల్పులకు సబ్సిడీతో ముడిసరుకు అందించాలని కోరారు. దేవాలయాల్లో స్థపతుల నియామకానికి ప్రత్యేక పోస్టులు ఏర్పాటు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.హస్తకళాకారులకు 2020 నుండి పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర స్థాయి అవార్డులను ప్రదానం చేయాలని, హస్తకళలు, చేనేత, ఖాదీ గ్రామీణ పరిశ్రమలకు క్లస్టర్ విధానంలో ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు.ఇక బీసీలకు వారి జనాభా నిష్పత్తి మేరకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరగా, స్పందించిన నారా లోకేష్ బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని, వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్‌పై అవగాహన సదస్సు



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1, గాయత్రి వార్తలు:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ఏప్రిల్ 1, 2026 నుండి అమలులోకి వచ్చింది.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కర్‌పేటలో చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి ఎడిఈ శైలజ మరియు సిడిఈ పి.హరినాథ్ బాబు పాల్గొని పథకం వివరాలను కార్మికులకు వివరించారు.ప్రతి చేనేత కార్మికుడు ఈ పథకం ప్రయోజనం పొందేలా అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ద్వారా చేనేత కార్మికులకు ఆర్థికంగా ఉపశమనం లభిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అలాగే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి భాస్కర్‌పేట యూనిట్ ఇన్‌చార్జ్ చల్లా గోవిందయ్య,చల్లా సునితమ్మ, కన్నా వెంకటేశ్వర్లు చేనేత కార్మికుల తరపున కృతజ్ఞతలు తె లిపారు.ఈ కార్యక్రమంలో భాస్కర్‌పేట చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.